మెట్రో
తెలుగు డైలీ

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

మానకొండూరు
మెట్రో తెలంగాణ డైలీ

అర్హులందరికీ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతుందని ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నిర్వహిస్తున్న గ్రామసభలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని సంక్షేమ పథకాలను పొందాలని శంకరపట్నం తాసిల్దార్ బత్తుల భాస్కర్ అన్నారు. బుధవారం మానకొండూరు నియోజకవర్గం లోని శంకరపట్నం మండలం లోని కేశవపట్నం, ధర్మారం, చింతల పల్లె గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తెలుపు రేషన్ కార్డులు, రైతు భరోసా లబ్ధిదారుల ఎంపిక గ్రామసభలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మండల తాసిల్దార్ బత్తుల భాస్కర్, ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ మాట్లాడారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గ్రామసభలు నిర్వహించి గ్రామసభలో ప్రజల ముందు, రాజకీయ పార్టీల నాయకుల ఎదుట, లబ్ధిదారుల ఎంపిక చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ గ్రామ సభలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కాసగోని ప్రభాకర్, ఆర్ ఐ ప్రత్యూష, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు



# 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు

**-ఇక కార్డుల జారీ నిరంతర ప్రక్రియ**

**- అర్హత కలిగిన వారందరికీ పథకాలు వర్తింపు**

**-రేణికుంట గ్రామసభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**మానకొండూర్:** మెట్రో తెలంగాణ డైలీ

రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల మందికి రేషన్ కార్డులు అందించనున్నట్టు రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల కోసం లబ్ధిదారు లను గుర్తించేందుకు తిమ్మాపూర్ మండలం రేణికుంటలో బుధవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన గ్రామసభకు బీసీ సంక్షేమం, రవాణాశాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం 40 వేల వరకు రేషన్ కార్డులు ఇవ్వగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 13 నెలలకే 40 లక్షల మందికి రేషన్ కార్డులు ఇచ్చేందుకు పూర్తిస్థాయిలో సన్నాహాలు చేసిందన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్టపర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకున్నదని, అందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతోపాటు మంత్రులంతా కలిసి ప్రజాపంపిణీ విధానంలో ప్రజలకు మరింత మేలు చేకూర్చాలని నిర్ణయించడం జరిగిందని, అందుకు అనుగుణంగా మార్పులకు శ్రీకారం చుట్టామని ఆయన వివరించారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, కొత్త రేషన్‌కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద అర్హత కలిగిన ప్రతి ఒక్కరి లబ్ధిచేకూర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గ్రామసభల్లో వెల్లడించే జాబితాల్లో పేర్లు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆయా పథకాల కోసం మళ్లీ పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజాపాలన, ప్రజావాణి, ఈసేవా కేంద్రాల్లో నమోదు చేసుకున్న దరఖాస్తులను కూడా అధికారులు పరిశీలిస్తారన్నారు. పాత రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పిస్తామన్నారు. రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరం సాగుతుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.



రేషన్ కార్డుల ప్రక్రియ పూర్తి కాగానే ప్రతీ వ్యక్తికి 6కిలోల సన్నబియ్యం ఇవ్వబోతున్నామని ప్రకటించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం తినడానికి పనికి బియ్యాన్ని పేదలకు అందించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అలా కాకుండా నాణ్యమైన సన్న బియ్యాన్ని ఇస్తుందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి 12వేల రూపాయలు అందించనున్నామని, వ్యవసాయ కూలీలను ఆదుకునే ఇలాంటి పథకం తెలంగాణలో తప్ప స్వతంత్ర భారతంలో మరెక్కడా లేదని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు.మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న నాలుగు ప్రతిష్టాత్మకంగా పథకాల కింద అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామన్నారు. ఆయా పథకాల కింద దరఖాస్తు చేసుకున్న వారు పేర్లు లేవని ఆందోళన చెందవద్దని, మళ్లీ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. చేసుకోవాలని సూచించారు.ఈ గ్రామసభలో రాష్ట్ర బీసీ సంక్షేమం,రవాణాశాఖామంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీ వెలిచాల రాజేందర్ రావు, మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### చారిత్రాత్మక నిర్ణయానికి

# ఎల్లుండే శ్రీకారం

**-ముఖ్య అతిథిగా రానున్న కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్**

**- కరీంనగర్ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు కేంద్ర మంత్రి బండి సంజయ్.**



కరీంనగర్ బ్యూరో ,మెట్రో తెలంగాణ డైలీ

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోజంతా మంచి నీళ్లను సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న కరీంనగర్ ముద్దుబిడ్డ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, అని కరీంనగర్ మేయర్ సునీల్ రావు వెల్లడించారు. తొలి అడుగు వేయబోతున్నారు. పైలెట్ ప్రాజెక్టుగా కరీంనగర్ లోని హౌజింగ్ బోర్డు కాలనీ పరధిలోని 2,660 ఇండ్లకు ఇకపై ప్రతిరోజు 24 గంటలపాటు తాగునీటిని సరఫరా చేసేందుకు సిద్దమయ్యారు. ఇప్పటి వరకు దేశంలోని ఒకటి, రెండు పట్టణాల్లో మాత్రమే ఇటీవల 24 గంటలపాటు తాగునీటి సరఫరా ఇచ్చే కార్యక్రమాలు ప్రారంభయ్యాయి. చండీగఢ్ లోని మణిమజ్రా పట్టణంలో గత ఏడాది ఆగస్టులో 24/7 గంటలపాటు తాగునీటిని సరఫరా చేసే కార్యక్రమాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాల్లోని ఏ పట్టణంలో కూడా 24 గంటలపాటు నిరంతరాయంగా మంచి నీటిని సరఫరా చేస్తున్న దాఖలాల్లేవు. కరీంనగర్ ఆ రికార్డును సొంతం చేసుకోబోతుందన్నారు.ఎల్లుండి జనవరి 24న కరీంనగర్ కార్పొరేషన్ లో పైలెట్ ప్రాజెక్టు కింద ఐదు డివిజన్లో 4,055 ఇళ్లకు 24 గంటల పాటు తాగునీటిని అందించాలనే ఆశయం నెరవేరడానికి అంకురార్పణ జరగబోతోంది. ఈ కార్యక్రమానికి కేంద్ర పట్టణాభివృద్ధి, గ్రుహనిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. ఈ సందర్భంగా ఖట్టర్ 2,200 ఇళ్లకు 24 గంటల పాటు తాగునీటిని అందించే కార్యక్రమాన్ని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ప్రారంభించనున్నారు. కొద్ది రోజుల్లోనే హౌజింగ్ బోర్డులో పరిధిలోని 4,055 ఇండ్లకు నిరంత రాయంగా మంచి నీళ్లు సరఫరా కానున్నాయి. కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకారంతో కరీంనగర్ నగర మేయర్ సునీల్ రావు ఆధ్వర్యంలో రూ.18 కోట్ల వ్యయంతో చేపట్టిన నిరంతరాయ మంచి నీటి సరఫరా పనులన్నీ పూర్తయ్యాయి. తెలుగు రాష్ట్రాల్లోనే ఎక్కువ ఇళ్లకు 365 రోజులపాటు తాగునీటిని అందించిన కరీంనగర్ కార్పొరేషన్ కు దక్కబోతోంది. దీంతోపాటు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను కూడా మనోహర్ లాల్ ఖట్టర్ ప్రారం భించబోతున్నారు. అంబేద్కర్ స్టేడియంలో రూ.22 కోట్లతో నిర్మించిన స్పోర్ట్స్ కాంప్లెక్స్, అనుబంధ పనులను, రూ.8.2 కోట్లతో మల్టీపర్పస్ స్కూల్ లో చేపట్టిన పార్క్ పనులను, రూ.1.10 కోట్ల వ్యయంతో నిర్మించిన రాజీవ్ పార్క్ అభివృద్ధి పనులను, నగరంలోని ఆంబోతు వీర్యం కేంద్రం వద్ద పద్మా నగర్ లో రూ.14 కోట్లతో నిర్మించిన 'ఇంటిగ్రేటెడ్ మార్కెట్' భవనాన్ని, రూ.10.2 కోట్లతో నిర్మించిన స్మార్ట్ క్లాస్ రూమ్ ను, సుభాష్ నగర్ పాఠశాలలో రూ.10.2 కోట్లతో నిర్మించిన స్మార్ట్ డిజిటల్ క్లాస్ ను కేంద్ర మంత్రులు ఖట్టర్, బండి సంజయ్ చేతుల మీదుగా ప్రారంభిస్తారు.మరోవైపు కరీంనగర్ బైపాస్ రోడ్డు వద్దనున్న డంప్ యార్డ్ తో స్థానిక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రజల పడుతున్న ఇబ్బందులను దూరం చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ సంకల్పించారు. అందులో భాగంగా ఎల్లుండి కరీంనగర్ కు వస్తున్న మనోహర్ లాల్ ఖట్టర్ ను డంప్ యార్డ్ ను సందర్శించేలా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా డంప్ యార్డ్ నుండి ప్రజలు పడుతున్న ఇబ్బందులను అధిగమించేలా కేంద్ర మంత్రులు ఒక ప్రకటన చేసే అవకాశాలున్నాయి.దీంతోపాటు తొలిసారి హర్యానా మాజీ సీఎం, కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కరీంనగర్ వస్తుండటంతో... హౌజింగ్ బోర్డు కాలనీలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బండి సంజయ్ తోపాటు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా హాజరుకానున్నట్లు అధికార వర్గాలు తెలిపారు. మరోవైపు కరీంనగర్ సమగ్ర అభివృద్ధి కోసం మరిన్ని ప్రణాళికలను రూపొందించిన బండి సంజయ్, సునీల్ రావు వీటి అమలు కోసం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ సహకారం కోరనున్నట్లు సమాచారం.

# అర్హులందరికీ లబ్ధి చేకూర్చేందుకే ప్రజా పాలన గ్రామ సభలు

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి**

**సద్వినియోగం చేసుకోవాలని హితవు**






నిజామాబాద్, జనవరి 22 ౧ మెట్రో తెలంగాణ డైలీ

సంక్షేమ పథకాల ద్వారా అర్హులందరికీ లబ్ధి చేకూర్చడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహిస్తోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు. ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద లబ్ధి పొందేందుకు గాను అర్హులైన ప్రతి ఒక్కరు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. ఆర్మూర్ మండలం గోవింద్ పెట్, మోర్తాడ్ మండలం సుంకేట్ గ్రామాలలో బుధవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో కలెక్టర్ పాల్గొన్నారు. ఆయా పథకాల కింద అర్హులుగా గుర్తించబడిన వారి ముసాయిదా జాబితాను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. జాబితాలో పేర్లు లేని వారి నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం గ్రామ సభల్లో చదివి వినిపించిన పేర్లు ముసాయిదా జాబితా మాత్రమేనని, ఇందులో అనర్హులు ఉంటే వారి పేర్లను లబ్ధిదారుల జాబితా నుండి తొలగించడం జరుగుతుందన్నారు. అదే సమయంలో ఇంకనూ ఎవరైనా అర్హులు మిగిలి ఉంటే వారి నుండి దరఖాస్తులు స్వీకరించేందుకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామ సభలు నిర్వహిస్తోందని స్పష్టం చేశారు. ఒకవేళ ఏవైనా కారణాల వల్ల గ్రామ సభలలో ఎవరైనా దరఖాస్తులు చేసుకోలేకపోయిన వారు ఈ నెల 24వ తేదీ అనంతరం మండల పరిషత్ కార్యాలయాలలో గల ప్రజా పాలన సేవ కేంద్రాలలో కూడా దరఖాస్తులు అందించవచ్చని సూచించారు. ఇప్పటి వరకు వివిధ మార్గాల ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి రూపొందించిన ముసాయిదా జాబితాను ప్రజల పరిశీలన కోసం గ్రామ పంచాయతీ బోర్డులపై అతికించడం జరుగుతుందన్నారు. ముసాయిదా జాబితాలో అనర్హులు ఉన్నట్లు గుర్తిస్తే, అధికారులకు లిఖితపూర్వకంగా లేదా ఫోన్ ద్వారా తెలియజేయవచ్చని, నేరుగా కూడా సంప్రదించవచ్చని కలెక్టర్ సూచించారు. సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ముసాయిదా జాబితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళనకు, అపోహలకు గురి కావలసిన అవసరం లేదన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు తదితర పథకాల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామని భరోసా కల్పించారు. ఈ మేరకు గ్రామాలలో అర్హులైన వారు ఆయా సంక్షేమ పథకాల కింద దరఖాస్తులు చేసుకునేలా విద్యావంతులు, యువకులు ,గ్రామ పెద్దలు చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు.

**సైబర్ మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి**

కాగా, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడే అవకాశం ఉందని సుంకేట్ గ్రామసభలో స్థానిక ఎస్.ఐ ప్రజలను అప్రమత్తం చేశారు. సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని ఎవరైనా కొత్త ఫోన్ నెంబర్ల నుండి కాల్ చేస్తే, అలాంటి వారిని నమ్మకూడదని, సంబంధిత అధికారులను సంప్రదించి నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఫోన్లో బ్యాంక్ ఖాతా నెంబర్లు, ఓటీపీ నెంబర్లు, ఆధార్ కార్డు నెంబర్లు తెలుపవద్దని జాగ్రత్తలు సూచించారు. గ్రామ సభలలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస రావు, మోర్తాడ్ ఎంపీడీఓ బ్రహ్మానందం, తహశీల్దార్ సత్యనారాయణ, మండల వ్యవసాయ అధికారి లక్ష్పతి తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలో ఉన్న లేకున్నా ప్రజల కోసం పనిచేస్తా

**మాజీ కార్పొరేటర్ ముజాహిద్ ఖాన్**



నిజామాబాద్, జనవరి 22 మెట్రో తెలంగాణ డైలీ

అధికారం లో ఉన్న లేకున్నా ప్రజల కోసం పనిచేసే వ్యక్తినని మాజీ కార్పొరేటర్ ముజాహిద్ ఖాన్ అన్నారు. ప్రభుత్వం తలపెట్టిన ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించేందుకు నిర్వహిస్తున్న వార్డ్ సభలలో భాగంగా 32 డివిజన్ హాబీబ్ నగర్ లో వార్డ్ సభ జరిగింది. 4 వందల కొత్త అప్లికేషన్ లను బాధితులకు అందజేశారు.ఇది వరకు క్షేత్ర స్థాయి లో దరఖాస్తు చేసుకున్న 189 మందికి కొత్త రేషన్ కార్డు లు, 80 మంది కి ఇందిరమ్మ మంజూరు అయినట్టు మాజీ కార్పొరేటర్ ముఖాహిద్ ఖాన్ తెలిపారు. జాబితాలో పేరు రాని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని మాజీ కార్పొరేటర్ ముజహిద్ ఖాన్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయం లోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. మూజాహిద్ ఖాన్ కార్పొరేటర్ గా ఉన్న సమయం లో సైతం ఈ ప్రాంత ప్రజానీకం కోసం ఎంతో శ్రమించారని పలువురు తెలిపారు.జాబితాలో పేరు లేని నిరుత్సాహంగా పడకుండా మరో మారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఇది నేటితో ముగిసే ప్రక్రియ కాదని నిరంతర ప్రక్రియ అని తెలిపారు.. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు జావేద్ ఖాన్, ఫైసల్, పర్వజ్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ కు రానున్న రైతు ఆత్మహత్యల అధ్యయన కమిటీ

**ఈనెల 24న ఉమ్మడి జిల్లాలో పర్యటన.**

ఆదిలాబాద్, జనవరి : 22 (మెట్రో తెలంగాణ డైలీ

రైతు ఆత్మహత్యల అధ్యయన కమిటీ ఈనెల 24వ తేదీన ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో తమ మొదటి పర్యటన కొనసాగించనుందని మాజీ మంత్రి జోగు రామన్న తెలిపారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పడిన రైతు ఆత్మహత్యల అధ్యయన కమిటీ 9 మంది సభ్యులతో ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో పర్యటించి రైతు కుటుంబాలతో పాటు రైతులను రైతు సంఘం నాయకులను కలిసి వారితో సమీక్షించి రైతు సమస్యల పరిష్కారానికి బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై ఒత్తిడి పెంచడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో క్రైమ్ రేట్ పెంచి రైతులపై రైతు మద్దతుదారులపై అక్రమ కేసులు పెట్టాలని ఆలోచన తప్ప రైతు సంక్షేపపై దృష్టి సారించడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచేందుకే రైతు ఆత్మహత్యల అధ్యయన కమిటీ రైతులకు మద్దతుగా వారికి అండగా ఉండేందుకు నెలరోజుల పాటు తెలంగాణ రాష్ట్రంలో పర్యటనలు చేయనుందని అందులో భాగంగా మొదటి పర్యటన ఉమ్మడి ఆదిలాబాద్ నుండి ప్రారంభం కానుంది తెలిపారు.



## అన్న సాగర్ గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు..



ఎల్లారెడ్డి జనవరి22 మెట్రో తెలంగాణ డైలీ

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మధన్ మోహన్ చేస్తున్నటువంటి అభివృద్ధి పనుల గురించి కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమా పథకాలను అన్నసాగర్ గ్రామంలో గడప గడపకు తిరుగుతూ వివరించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మట్లాడుతూ జనవరి 26 నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,నూతన రేషన్ కార్డులు ప్రభుత్వం ఇస్తుంది అని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే కో- ఆర్డినేషన్ కమిటీ సభ్యులకుతెలపాలన్నారు.అదేవిధంగా గ్రామ సభల్లో పాల్గొని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ ఐక్యమత్యం గా ఉండి సర్పంచ్ అభ్యర్థులను, ఎంపీటీసీ, జెడ్పీటీసీ అభ్యర్థులను భారీ మెజారిటతో గెలిపించుకోవాలని తెలియజేయడం జరిగింది.అనంతరం అన్నసాగర్ గ్రామంలో పల్లె నిద్ర చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి,మాజీ ఎంపిటిసి గురుప్రతాప్, పెద్దారెడ్డి మాజీ ఎంపీటీసీ సంతోష్,డైరెక్టర్ గంగా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పోసాన్ పల్లి లింగం, రామా గౌడ్,గ్రామ అధ్యక్షుడు కృష్ణ రెడ్డి,మండల యూత్ ఉపాధ్యాక్షుడు కిరణ్, అశోక్ రెడ్డి,హైమద్, మహేష్,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలి

## -సమాజానికి జర్నలిస్టు డాక్టర్ తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి




మంచిర్యాల, జనవరి 22 (మెట్రో తెలంగాణ డైలీ): పత్రికలు ప్రజల పక్షాన ఉండి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా వారధిగా పని చేయాలని తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తా సమీపంలో గల నార్త్ ఇన్ హొటల్ లో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐ. జె. యు.) మంచిర్యాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజాస్వామ్యం – మీడియా బాధ్యత పై నిర్వహించిన సెమినార్ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు నగునూరి శేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రూపిరెడ్డి ప్రకాష్ రెడ్డి, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు దేగ సత్యం, ప్రధాన కార్యదర్శి పింగిలి సంపత్ రెడ్డి, కోశాధికారి కేశెట్టి వంశీకృష్ణ, యూనియన్ ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ మాట్లాడుతూ పత్రికా స్వాతంత్రాన్ని రాజ్యాంగ పుటలలో బంధించవద్దని, ప్రజల పక్షాన నిలిచి వారి సమస్యల సాధన దిశగా తోడ్పాటు అందించాలని అన్నారు. సమాజంలో జరుగుతున్న ప్రతి విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని, రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో ప్రజలను చైతన్యపరచాలని తెలిపారు. సమాజానికి జర్నలిస్టు డాక్టర్ వంటి వాడని, దెబ్బతిన్న సమాజాన్ని ఆరోగ్యంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందని అన్నారు. ప్రభుత్వం, అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు చేసే ప్రజా వ్యతిరేక ధోరణిని ఎలాంటి పక్షపాతం లేకుండా పారదర్శకంగా ప్రజలకు వివరించి సమాజాన్ని తీర్చిదిద్దుదామని అన్నారు. దేశంలో ప్రెస్ అకాడమీ ఏర్పాటు అయినప్పుడు సంస్థలో ఉన్న సభ్యులు తరువాత ప్రధానమంత్రి, రాష్ట్రపతి, అత్యున్నత న్యాయస్థానానికి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి సమాజానికి తమదైన శైలిలో సేవలు అందించారని తెలిపారు. కార్మిక రంగాలలో శ్రమించే కార్మికుల మాదిరిగా పని గంటల విధానానికి అతీతంగా ఎల్లవేళలా సమాజ శ్రేయస్సులో తమ వంతు బాధ్యత నిర్వహిస్తారని అన్నారు. ప్రతి జర్నలిస్ట్ పత్రిక విలువలను కాపాడడంలో తమ వంతు నైతిక బాధ్యత వహించాలని, సమాజంలో జరిగే చెడును తెలియజేయడం, నిలిపివేయడం, అవాస్తవాలను ప్రదర్శించడం అంశాలపై వ్యక్తిగత పరిశీలన జరుపుకొని సమాజానికి మేలు చేయాలని అన్నారు. వార్తలలో అవస్తవాలతో గౌరవం సన్నగిల్లుతుందని, స్తబ్దత లేని ప్రవర్తనతో వ్యవహరించవద్దని అన్నారు. 2007 సంవత్సరంలో జర్నలిస్టుల వేతన సంఘం ఏర్పాటు చేసి 2010 సంవత్సరంలో అమలుకు సిఫార్సు చేయడం జరిగిందని, 2011 సంవత్సరంలో నోటిఫికేషన్ అమలుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, ఇందులో 12 రకాల వేతనాలను నిర్ధారించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం, న్యాయం, అధికారాలలో నెలకొన్న అవినీతిని ఎత్తి చూపేది మీడియా మాత్రమేనని, మీడియాపై జరుగుతున్న దాడుల గురించి ప్రతి జర్నలిస్టు కచ్చితంగా ఆలోచించి సరైన నిర్ణయంతో ముందుకు సాగాలని తెలిపారు. రాజ్యాంగంలో పేర్కొన్న ఆర్టికల్ 19–1 ఎ ప్రకారం అందించిన పత్రిక స్వేచ్ఛను సమర్ధవంతంగా వినియోగించుకుని సమాజ శ్రేయస్సు దృష్ట్యా వర్కింగ్ జర్నలిస్టులుగా తమదైన ముద్ర వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి జె. శారద, యూనియన్ ప్రతినిధులు, జిల్లా

## అన్నసాగర్ లో ప్రజాపాలన గ్రామ సభ



ఎల్లారెడ్డి జనవరి22మెట్రో తెలంగాణ డైలీ

ప్రజా పాలన గ్రామసభ ఎల్లారెడ్డి మండలంలోని అన్నా సార్ గ్రామం లో గ్రామ ప్రత్యేక అధికారి మరియు మండల విద్యాధికారి ఏ వెంకటేశం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ గ్రామ సభలో సుమారు 200 మంది గ్రామస్తులు పాల్గొనడం జరిగింది ఈ గ్రామ సభలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల గురించి గ్రామస్తుల సమక్షంలో అర్హులు అయిన వారి జాబితా చదవడం జరిగింది ఈ జాబితాలో లేనివారు కొత్తగా దరఖాస్తులు కూడా స్వీకరించడం జరిగింది గ్రామ సభలో పంచాయతీ సెక్రెటరీ రాజుగారు వ్యవసాయ అధికారి రాజా గౌడ్, రెవెన్యూ అధికారి సుధాకర్ మరియు ఉపాధి హామీ పథకం అధికారి నరేష్ గారు ఇందిరా క్రాంతి పథకం సిసి గోపాల్ గారు ఆరోగ్య సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## నామకరణ మహోత్సవం లో మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్

ఎల్లారెడ్డి జనవరి22 మెట్రో తెలంగాణ డైలీ

ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని లింగంపెట్ మండల భవానిపెట్ గ్రామ బి.ఆర్.ఎస్ నాయకుడు పుట్నాల మనోహర్ మనుమరాలి నామకరణ మహోత్సవంలో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పాల్గొన్నారు. అనంతరం చిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంట బిఆరెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## దేవునిపల్లి లో ప్రజాపాలన గ్రామ సభ

ఎల్లారెడ్డి జనవరి22 మెట్రో తెలంగాణ డైలీ

కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో భాగంగా ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని 4 వ వార్డ్ దేవునిపల్లిలో వార్డు సభ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పిఏసీఎస్ డైరెక్టర్ నాగం గోపికృష్ణ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు. రైతు భరోసా. ఇందిరమ్మ ఇల్లు మొదలైన పథకాలు పార్టీలకు అతీతంగా నిజమైన లబ్ధిదారులకు పథకాలను అందేలా చూస్తామని ఏ ఒక్క నిరుపేదకు కూడా అన్యాయం జరగకుండా లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఎమ్మెల్యే అనుమతితో 4 వ వార్డ్ నాయకులమందరం అధికారులకు ఆదేశించడం జరిగింది ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదనన్న పై కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చిన ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటాం ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు స్థానిక కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు.

ఎల్లారెడ్డి జనవరి22 మెట్రో తెలంగాణ డైలీ

అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించనున్నట్లు ఎల్లారెడ్డి పట్టణ 9 వ వార్డు కౌన్సిలర్ గాదె విజయలక్ష్మి తిరుపతి తెలిపారు. బుధవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో జరిగిన ప్రజా పాలన సదస్సులో ఆమె పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వార్డు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## భవానీపేట గ్రామం లో సీసీ రోడ్ నిర్మాణ పనులు ప్రారంభం

ఎల్లారెడ్డి జనవరి22 మెట్రో తెలంగాణ డైలీ



ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని లింగంపేట్ మండల్ భవానీపేట గ్రామం లో ఎమ్మెల్యే మదన్ మోహన్ గ్రామం లో రోడ్ లు గ్రామం ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని తెలిసి భవాని పేట్ గ్రామానికి 5లక్షలు సీసీ రోడ్ సాంక్షన్ చేయడం జరిగింది భవాని పేట్ గ్రామస్తులు సంతోషం వెక్తం చేశారు ఈరోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరు కలిసి ఈరోజు సిసి రోడ్ నిర్మాణం ప్రారంభించడం జరిగింది కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైనారిటీ సెల్ రఫీయొద్దీన్ గ్రామ శాఖ అధ్యక్షులు జీవన్ దర్శనం సాయిలు ముకందా గారి సాయిలు నాగులరీ సాయిలు కొలిమ్ లక్ష్మి నారాయణ సందప్ వడ్ల విఠల్ పోచయ్య నారాయణ మదర్ పాషా మాజీ ఎంపీటీసీ యదుల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు అందరు పాల్గొన్నారు

## మాలోత్ తండా గ్రామ పంచాయతీ గ్రామ సభ



ఎల్లారెడ్డి జనవరి22
మెట్రో తెలంగాణ డైలీ

నూతన రేషన్ కార్డుల రైతు ఆత్మీయ భరోసా రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు దరఖాస్తు కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూడా అందరూ గ్రామసభలలో పాల్గొనాలని ఎమ్మెల్యే ఆదేశాలతో బుధవారం లింగంపేట్ మండల్ మాలోతో తండా గ్రామపంచాయతీ గ్రామసభలో గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది కార్యక్రమం లో ప్రభుత్వం అధికారులు పంచాయతీ కార్యదర్శులు మాజీ ఎంపీటీసీ యదుల్ రమేష్ ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ ,గ్రామ శాఖ అధ్యక్షులు కోఆర్డినేషన్ కమిటీ సభ్యులకు, సీనియర్ నాయకులకు, గ్రామ కాంగ్రెస్ కమిటీ సభ్యులకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు, కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటి సభ్యులుఅందరు పాల్గొన్నారు

## సతీష్ చంద్ర కు ఘన సన్మానం



ఎల్లారెడ్డి జనవరి22 మెట్రో తెలంగాణ డైలీ

కామారెడ్డి జిల్లా మర్కల్ గ్రామం నందు ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి నందు సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న సతీష్ చంద్ర తన 25 సంవత్సరాల సర్వీస్ ను విజయవంతంగా పూర్తి చేసుకొని, వృత్తి లో భాగంగా కళాశాల కు వివిధ రకాల సేవలు అందించినందుకు గాను, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. సి. శోభారాణి, వైస్ ప్రిన్సిపల్ మీనా, అకాడమిక్ కో ఆర్డినేటర్ వనజ తో పాటు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం అతన్ని ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేసారు.

## వ్యక్తి అదృశ్యం పై కేసు నమోదు చేసిన పోలీసులు

ఎల్లారెడ్డి జనవరి22 మెట్రో తెలంగాణ డైలీ

ఎల్లారెడ్డికి చెందిన అల్లం శాంత ఫిర్యాదు మేరకుఆమె భర్త అయినా అల్లం రాములు ఎల్లారెడ్డి నందు కూలి పని చేసుకుని జీవిస్తాడు. ఆమె భర్త రాములు గత మూడు నెలల నుండి తనకు కాలు నొప్పి అవ్వడంతో పనికి వెళ్లడం లేదు. నొప్పి తగ్గిన తర్వాత కూడా ఆమె భర్త పనికి వెళ్ళకపోవడంతో ఆమెకు, భర్తకు చిన్నచిన్న విషయాలకు గొడవలు జరుగుతున్నాయి. ఈ నెల 12 వ తేదీ నాడు సాయంత్రం ఆమెకు, భర్తకు పని విషయమై గొడవ జరిగినది. ఆ తర్వాత వారు రాత్రి అందాజా 10 గంటలకు తిని పడుకున్నారు. తర్వాత తెల్లారి 13వ తేదీ నాడు ఉదయం 8 గంటలకు ఆమె నిద్రలోనుండి మేల్కొని చూసేసరికి ఇంట్లో ఆమె భర్త కనిపించలేదు. రాములు తన ఫోన్ ఇంట్లో పెట్టి సిమ్ తన వెంట తీసుకువెళ్లినాడు. ఆమె తన భర్త కోసం చుట్టుపక్కల, తెలిసిన వారి దగ్గర వెతకగా తన ఆచూకీ ఎక్కడ దొరకలేదు అనే ఫిర్యాదు రాగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది అని ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపినారు

## వ్యభిచార గృహంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

నిజామాబాద్ జనవరి 22:మెట్రో తెలంగాణ డైలీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాలుగో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యభిచార గృహంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం దాడులు నిర్వహించారు. ఇన్చార్జిసిపి ఆదేశాల మేరకు ఏసీపీ టాస్క్ ఫోర్స్ నాగేంద్ర చారి ఆధ్వర్యంలో విశ్వసనీయ సమాచారం మేరకు సిఐ. టాస్క్ ఫోర్స్ అంజయ్య సిసిఎస్ సిబ్బందితో పంచముఖి హనుమాన్ టెంపుల్ బ్యాక్ సైడ్, రోడ్ నెంబర్ 7 నందు వ్యభిచార గృహంపై దాడులు నిర్వహించారు. వ్యభిచారం నిర్వాహకుని ఇద్దరు బాధితులను,ఇద్దరు కస్టమర్ లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 6సెల్ ఫోన్స్ 5900 నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అనంతరం వారిని నాలుగో టౌన్ పోలీసులకు అప్పగించారు.

## నెలకొరిగిన చెట్టును తొలగించిన ట్రాఫిక్ పోలీసులు



నిజామాబాద్ జనవరి 22:మెట్రో తెలంగాణ డైలీ

నగరంలోని తిలక్ గార్డెన్ కాంప్లెక్స్ వద్ద గల చెట్టు అకస్మాత్తుగా కూలిపోయింది. బుధవారం సాయంత్రం చెట్టు అకస్మాత్తుగా రోడ్డు పైన పడిపోవడంతో చెట్టు కింద పార్కింగ్ చేసిన కారు, ద్విచక్ర వాహనాలు ధ్వంసానికి గురై ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. విషయం తెలిసిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని కట్టర్ సహాయంతో చెట్టును కట్ చేసి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చేయాడంతో స్థానిక ప్రజలు ట్రాఫిక్ పోలీసును అభినందించినారు.

## మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

మంచిర్యాల, జనవరి 22 మెట్రో తెలంగాణ డైలీ

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో 2025 సంవత్సరానికి గాను ప్రవేశాల కొరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని విద్యాలయం ప్రిన్సిపాల్ మందపెల్లి సంధ్య బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పాఠశాలలో 5వ తరగతిలో మైనార్టీ విద్యార్థులకు 60 సీట్లు, ఇతరులకు 20 సీట్లు కలవని తెలిపారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎంపిసి, బైపిసి గ్రూప్ లలో ఒక్కో గ్రూప్ లో మైనార్టీలకు 30 సీట్లు, ఇతరులకు 10 సీట్లు కలవు అన్నారు. ఆసక్తిగల విద్యార్థులు అన్ లైన్ లో జనవరి 18 నుండి ఫిబ్రవరి 28 వరకు www.tmreistelangana.cgg.gov.in వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలి తెలిపారు. మరిన్ని వివరాలకు 7331170841, 9908959181 సెల్ నెంబర్ లను సంప్రదించాలని లేదా జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని లక్ష్మీ నగర్ రోడ్ నెంబర్ 8 లో గల తెలంగాణ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలకు నేరుగా వచ్చి సంప్రదించాలని సూచించారు.



## సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

రామకృష్ణాపూర్, జనవరి 22 మెట్రో తెలంగాణ డైలీ

రామకృష్ణాపూర్ పట్టణంలో హరిహర క్షేత్రమైన శ్రీ కోదండ రామాలయంలో బుధవారం సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం వేద పండితులు ఆలయ ప్రధాన అర్చకులు అంబా ప్రసాద్,రామకృష్ణ,శరత్ శర్మ,సాయి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. అయోధ్యలో పవిత్రమైన బాల రాముడి విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించి సంవత్సరము అయినా సందర్భంగా వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా రామకృష్ణాపూర్ పట్టణం కోదండ రామాలయం ఆలయంలో సీతారామ చంద్ర స్వామి వారి శాంతి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ దేవేందర్ దంపతులు పాల్గొన్నారు.అలాగే ప్రత్యేకమైన గోమాత దీక్షా స్వాముల దంపతులు సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులందరికీ కోదండ రామాలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందించారు.

## ఉత్సాహంగా జర్నలిస్టుల క్రీడలు



నిజామాబాద్ జనవరి 22 మెట్రో తెలంగాణ డైలీ

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ పోటీల్లో ఇందూర్ లెవెన్ జట్టు విజయం సాధించింది. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో బుధవారం నిర్వహించిన క్రికెట్ పోటీలను డిసిపి( అడ్మిన్) బస్వా రెడ్డి బాపూజీ వచనాలయం చైర్మన్ భక్తవత్సలం (ఢిల్లీ) హాజరై ప్రారంభించారు. మొదట బ్యాటింగ్ చేసిన ఇందూర్ లెవెన్ జట్టు 16 నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి మొత్తం 131 పరుగులు చేశారు. 132 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన నిజామాబాద్ లెవెన్ జట్టు 16 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి కేవలం 86 పరుగులు చేసి ఓటమి చెందారు.

## గ్రోల్డ్ షాపులకు హై సెక్యూరిటీ తాళాలను నియమించుకోవాలి

### ఏసిపి రాజా వెంకట్ రెడ్డి



నిజామాబాద్ జనవరి 22 (మెట్రో తెలంగాణ డైలీ

బంగారు షాపు యజమానులు తమ షాపులకు ఐస్ సెక్యూరిటీ తాళాలను అమర్చుకోవాలని నిజామాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజా వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం నగరంలోని ఒకటవ టౌన్ పరిధిలో ఉన్న గోల్డ్ షాప్ (మర్చేంట్) ఓనర్స్ కిఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, 1 టౌన్ ఇన్స్పెక్టర్ రఘుపతి లు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న దొంగతనాలు, సైబర్ నేరల పై అవగాహనా మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలు తెలిపారు. బంగారు షాపు యజమానులు తమ షాపులకు ఫిసికల్ సెక్యూరిటీ గార్డు లను నియమించుకోవాలనీ,. హై సెక్యూరిటీ లాక్ లను వాడాలన్నారు.అదేవిధంగా బిజినెస్ సమయంలో తరువాత గోల్డ్ , క్యాష్ సేఫర్ లో భద్రపర్చాలనీ, సేఫర్ లు ఎవరికీ కనిపించని ప్లేస్ లో పెట్టాలనీ, క్యాష్ ట్రాన్సక్షన్స్ ను తగ్గించి, డిజిటల్ ట్రాన్సక్షన్స్ మాత్రమే చేయాలనీ సూచించారు. షాప్ లల్లో హై రిజల్లుషన్ సీసీటీవీ కెమెరాలు బిగించాలి, వాటిని క్లౌడ్ స్టోరేజ్ కి అనుసంధానం చేయాలని, షాప్ లల్లో అలారం సిస్టం ని ఇన్స్టాల్ చేసుకోవాలి, వాటిని పోలీస్ స్టేషన్ కి అనుసంధానం చేయాలన్నారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఏ విధంగా నడుచుకోవాలో పని వాళ్లకు ముందే ట్రయల్ చేపించాలనీసరి పడు గూర్కాలని నియమించి, తగు పెట్రోలింగ్ ని ఏర్పాటు చేయాలి. పానిక్ బటన్స్ ని ఏర్పాటు చేసుకొని అవసరం అయినప్పుడు ఉపయోగించాలి,. క్యాష్, గోల్డ్ తరలించే వాహనాల కు జి పి ఎస్ ట్రాకెర్స్ ను ఏర్పాటు చేయాలన్నారు.. దొంగతనం, బర్గ్లారీ డామేజెస్ సెక్యూర్ కంప్రెహేన్సివే ఇన్సూరెన్సు కవరేజ్ చేపించాలనీ పైన చెప్పినవన్నీ సక్రమంగా పాటించినట్లయితే సైబర్ నేరాలను అరికట్ట వచ్చున్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో దాదాపు 100 మంది గోల్డ్ షాప్ యజమానులు పాల్గొన్నారు.